## వెంకటేశ్ సినిమాలో యానిమల్, జైలర్ యాక్టర్లు..
## అనిల్ రావిపూడి భారీ ప్లాన్



భగవంత్ కేసరి లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వెంకటేశ్ తో సినిమా చేస్తున్నట్టు ప్రకటించాడు డైరెక్టర్ అనిల్ రావిపూడి. 3గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ షురూ అయిన విషయం తెలిసిందే. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో ఈ చిత్రం కోసం భారీ సెట్ కూడా వేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ వీడియో కూడా రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో ద్వారా సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించింది అనిల్ రావిపూడి టీం. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే కీలక పాత్రలో నటిస్తున్నాడు. అంతేకాదు ప్రముఖ తమిళ నటుడు వీటీవీ గణేశ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సారి టాలీవుడ్‌తోపాటు ఇతర భాషల నటులను భాగస్వామ్యం సినిమాపై మరింత హైప్ పెంచేస్తున్నాడు అనిల్ రావిపూడి. ఇప్పటికే వెంకీ, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 చిత్రాలు ఘన విజయాన్ని అందుకున్నాయి. ఈ రెండు సినిమాలు తెరకెక్కించిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు మరోసారి హ్యాట్రిక్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. దర్బార్ హాల్ ఈ భారీ సెట్ వేయగా.. కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేస్తున్నట్టు చిత్రయూనిట్ ప్రకటించింది.

## జీవితాలను నాశనం చేసే వ్యక్తి త్రివిక్రమ్
## : సినీ నటి పూనం కౌర్

టాలీవుడ్ స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది సినీ నటి పూనం కౌర్. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా త్రివిక్రమ్‌పై పూనం విరుచుకుపడిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అతడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ మధ్య తెలుగు యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు చిన్న పిల్లల విషయంలో అమ్మాయిల విషయంలో సెక్సువల్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై బుధవారం తెలంగాణ పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. అయితే ఈ చిన్నపిల్లలతో పాటు ఆడపిల్లలపై ఇలాంటి వ్యాఖ్యలు కొత్తేమి కాదని ఇంతకుముందు కూడా తెలుగు హీరోలు



కూడా ఇలాంటి చేశారని సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చ జరిగింది. అయితే ఇందులో త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జల్సా సినిమాపై కూడా ప్రస్తావన వచ్చింది. జల్సా సినిమాలో పవన్ కళ్యాణ్ ఒక డైలాగ్ చెబుతాడు. పడుకోని ఉన్న అమ్మాయిని రేప్ చేస్తే ఆనందం ఏముంటుంది.. పరిగెత్తించి పరిగెత్తించి చేయాలి అనే డైలాగ్ ఉంటుంది. ఈ వ్యాఖ్యలపై రీసెంట్‌గా పూనం ఎక్స్‌లో స్పందిస్తూ.. త్రివిక్రమ్ నుంచి ఇంతకన్నా మంచి డైలాగ్స్ ఆశించడం తప్పే అవుతుంది అని తెలిపింది. దీనికి ఒక నెటిజన్ కౌంటర్ ఇస్తూ.. త్రివిక్రమ్ మీద మీకున్న ద్వేషాన్ని సోషల్ మీడియాలో చెప్పకండి అందరికి తెలుగు త్రివిక్రమ్ టాలెంట్ ఏంటో అని పెట్టాడు. ఈ కామెంట్‌కు గట్టి కౌంటర్ ఇచ్చింది పూనం కౌర్. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. మగవారి ఇగో కోసం ఆయన సపోర్ట్ చేస్తారని కూడా తెలుసు. నీవు నీ అనుభవంతో మాట్లాడుతుంటే.. నేను నా అనుభవంతో మాట్లాడుతున్నాను. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. ఒకసారి త్రివిక్రమ్ దగ్గరకు వెళ్లి తనకు ఆయన ఏం చేశాడో, వేరే వాళ్ల చేత ఏం చేయించాడో ఆయన్నే అడగండని మరోసారి ఫైర్ అయింది.

## 15 కోట్ల డాలర్ల బెన్ అఫ్లెక్ ఆస్తిలో..
## సగం డిమాండ్ చేస్తున్న జెన్నిఫర్ లోపేజ్



**న్యూఢిల్లీ:** జెన్నిఫర్ లోపేజ్, బెన్ అఫ్లెక్.. ప్రస్తుతం విడాకులు తీసుకునే ఆలోచనలో ఉన్నారు. ఆ జంట 2022లో పెళ్లి చేసుకున్నది. గత కొన్ని నెలల నుంచి ఆ ఇద్దరి మధ్య రిలేషన్ సరిగాలేదు. అయితే పాప్ స్టార్ జెన్నిఫర్ లోపేజ్.. భారీ స్థాయిలో భరణం డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నటుడు బెన్ అఫ్లెక్‌కు చెందిన 150 మిలియన్ల డాలర్ల ఆస్తిలో.. సగం వాటా కావాలని జెన్నిఫర్ డిమాండ్ చేయనున్నట్లు స్పష్టమవుతోంది. రేడార్ ఆన్‌లైన్ అనే వెబ్‌పోర్టల్ దీనికి సంబంధించిన కథనాన్ని రాసింది. నిజానికి జెన్నిఫర్ లోపేజ్ ఆస్తి సుమారు 400 మిలియన్ల డాలర్లుపైనే ఉంటుంది. అయితే ఈ ఇద్దరూ ఒక్కటైన తర్వాత .. జెన్నిఫర్ భారీ స్థాయిలో ఖర్చు చేసింది. ఇప్పుడు ఆ ఖర్చు మొత్తం బెన్ అఫ్లెక్ నుంచి లాగేయాలని ఆమె చూస్తోంది. ఒక మంచి వ్యక్తిలా ఉంటే ఏ సమస్య ఉండేది కాదు అని, కానీ జెన్నిఫర్‌ను అఫ్లెక్ పట్టించుకోవడం లేదని, అందుకే అతను జరిమానా చెల్లించక తప్పదు అని ఓ ప్రతినిధి తెలిపారు. జెన్నిఫర్ లోపేజ్ కన్నా ముందు.. జెన్నిఫర్ గార్నర్‌ను బెన్ అఫ్లెక్ పెళ్లి చేసుకున్నాడు.

## నాన్ థియాట్రికల్ రికార్డ్స్ బద్దలు కొట్టిన పుష్ప ది రూల్..
### టాప్ ప్రొడ్యూసర్ ఏమన్నారంటే..?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ . సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఆగస్టులో రావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తూ.. 2024 డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. కాగా ఇప్పుడు పుష్ప 2 హిందీ వెర్షన్ నాన్ థియాట్రికల్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తమిళ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా ఈ మూవీ నాన్ థియాట్రికల్ రైట్స్ రూ. 260 కోట్ల భారీ మొత్తం పలికాయి. సింగిల్‌గా లేదా మల్టీ లాంగ్వేజ్ పరంగా చూసుకున్నా నాన్ థియాట్రికల్ రైట్స్ విషయంలో ఈ ఫిగర్ ఇండియన్ సినీ చరిత్రలోనే అతి పెద్దదని చెప్పారు. ఇప్పుడీ కామెంట్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి. ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ షురూ చేసిన బన్నీ టీం.. పుష్ప పుష్ప సాంగ్ లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. మరోవైపు రెండో సాంగ్ సూసేకి కూడా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తోపాటు వేల సంఖ్యలో రీల్స్ నెట్టింట సందడి చేస్తున్నాఇ. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## సినీ ఫక్కీలో అరెస్ట్ అయిన యూట్యూబర్
## హనుమంతు.. నేడు హైదరాబాద్‌కు తరలింపు

చిన్న పిల్లల విషయంలో అసభ్యంగా ప్రవర్తిస్తూ నీచంగా వీడియోలు చేసిన తెలుగు యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు అరెస్ట్ అయ్యాడు. ప్రణీత్ బెంగళూరులో ఉన్నాడని సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం అతడిని అరెస్ట్ చేశారు.

అసలు ఏం జరిగిందంటే..ఫనుమంతు అనే పేరుతో యూట్యూబ్ ఛానల్ రన్ చేస్తున్న ప్రణీత్ తన ఛానల్‌లో తన ఫ్రెండ్స్‌తో కలిసి లైవ్ వీడియోస్‌కి రియాక్షన్ ఇవ్వడం, కామెంట్స్ చేయడం వంటివి చేస్తాడు. అయితే తన ఫ్రెండ్స్‌తో కలిసి ఒక వ్లాగ్ చేస్తూ.. తండ్రీకూతుళ్ల అనుబంధంపై లైంగిక కామెంట్లు చేశాడు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వివాదాస్పదంగా మారింది. ఈ వీడియోపై నెటిజన్లతో పాటు టాలీవుడ్ నటుడు సాయి ధరమ్ తేజ్, సింగర్ చిన్మాయి, అడివిశేష్, సూధీర్ బాబు, మంచు మనోజ్, స్పందిస్తూ.. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు, డిప్యూటీ సీఎంలను విజ్ఞప్తి చేశారు. దీంతో ఈ కేసును సూమోటోగా తీసుకున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పోలీసులు అతడిని బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు.



అయితే ఈ కేసులో మరో సంచలన విషయం బయట పడింది ఈ కేసు విషయంపై ప్రణీత్ బెంగళూరులో ఉన్నాడని ట్రాక్ చేసిన పోలీసులు అతడిని పట్టుకుందామని వెళ్లగా.. అతడు పోలీసుల కళ్లు గప్పి అమెరికాకు పారిపోతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ప్రణీత్ అమెరికాకు పారిపోతున్నట్లు సమాచారం అందుకున్న తెలంగాణ పోలీసులు హుటాహుటిన అతడిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఇక అరెస్ట్ అయిన అనంతరం తెలంగాణ పోలీసులు అతడిని స్థానిక కోర్టులో హాజరుపరిచారు.





## జైలు ఫుడ్ పడట్లేదు.. నాకు ఇంటి భోజనం
### కావాలి : కన్నడ హీరో దర్శన్



రేణుకా స్వామి హత్య కేసులో అరెస్టయిన ప్రముఖ కన్నడ హీరో దర్శన్ పరిస్థితి దారుణంగా మారినట్లు తెలుస్తోంది. తనకు జైలు ఫుడ్ పడట్లేదని ఇంటి నుంచి ఆహారం కావాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. జైలులో ఫుడ్ వలన డయేరియాతో బాధపడుతున్నానని ఫుడ్‌తో పాటు బెడ్, పుస్తకాలు కూడా కావాలని తన పిటిషన్‌లో కోరాడు. అయితే ఈ పిటిషన్‌ను విచరించిన కోర్టు ఖైదీలకు అందరికీ నిబంధనలు ఒకేలా ఉంటాయని తెలిపింది. అలాగే ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతామని పేర్కొంది. ఇక దర్శన్ ఇచ్చిన పిటిషన్‌పై జైలు అధికారులు, పోలీసులు, ప్రభుత్వానికి జస్టిస్ ఎస్ఆర్ శివకుమార్ నోటీసులు జారీ చేశారు. అనంతర ఈ విచారణను వాయిదా వేసిందిమరోవైపు, దర్శన్ తరపు న్యాయవాది తమ వాదనాలు వినిపిస్తూ.. దర్శన్‌కు జైలు ఫుడ్ పడట్లేదని పేర్కొన్నారు. దీంతో, విరేచనాల బారినపడ్డారని తెలిపారు. ఇది ఇలానే కొనసాగితే అతడి ఆరోగ్యం మీద ప్రభావం ఉంటుదని అన్నారు. అలాగే జైళ్ల చట్టం 1963లోని సెక్షన్ 30 ప్రకారం ఖైదీలకు బయటి ఆహారం, దుస్తులు, బెడ్ అనుమతించొచ్చని అన్నారు. ఈ కేసులో దర్శన్ ఇంకా దోషిగా తేలని విషయాన్ని కూడా ప్రస్తావించారు. దర్శన్ పిటిషన్‌లో ఉన్నవి అనుమతిస్తే ప్రభుత్వం ఖర్చు కూడా తగ్గుతుందని వెల్లడించాడు.

## హరిహరవీరమల్లు డైరెక్టర్ జ్యోతికృష్ణ
## ఇంట సంబరాలు

నటుడు, దర్శకుడు ఏఎం జ్యోతికృష్ణ ప్రస్తుతం టాలీవుడ్ మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నాడని తెలిసిందే. జ్యోతికృష్ణ ఇంట ఇప్పుడు సందడి వాతావరణం నెలకొంది. జ్యోతికృష్ణ-ఐశ్వర్య దంపతులు తల్లిదండ్రులుగా ప్రమోషన్ అందుకున్నారు. ఐశ్వర్య పండంటి పాపాయికి జన్మనిచ్చింది. తల్లీబిడ్డలిద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. తమ ఇంట మనవరాలు అడుగుపెట్టడంతో నిర్మాత ఏఎం రత్నం కుటుంబసభ్యులు. ఆనందంలో సంబురాలు చేసుకుంటున్నారు. జ్యోతికృష్ణ, ఐశ్వర్య వివాహం 2012లో కుటుంబసభ్యులు, సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఐశ్వర్య హైదరాబాద్ వాసి.. కాగా జ్యోతికృష్ణ-గోపీచంద్ కాంబోలో వచ్చిన ఆక్సిజన్ సినిమాతో నిర్మాతగా, ప్లే బ్యాక్ సింగర్‌గా ఎంట్రీ ఇచ్చింది. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న హరిహరవీరమల్లుకు ముందుగా క్రిష్‌ను డైరెక్టర్‌గా ప్రకటించారు మేకర్స్. అయితే పలు కారణాల వల్ల ఈ చిత్రం జ్యోతికృష్ణ చేతుల్లోకి వెళ్లింది. పవన్ కల్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సినిమాల షూటింగ్‌కు మరో మూడు నెలల సమయం పడుతుందని చెప్పారు. హరిహర వీరమీల్లు షూటింగ్ అప్‌డేట్‌పై రానున్న రోజుల్లో క్లారిటీ రానుంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ యాక్టర్లు బాబీ డియోల్, నోరా ఫతేహి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com